RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 340 శనివారం 12 - 07 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ హైకమాండ్



రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక వ్యవహారంపై రాజాసింగ్ అసంతృప్తి

పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వైనం

రాజీనామాను ఆమోదించనట్టు అరుణ్ సింగ్ ప్రకటన

పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని అందుకే పార్టీకి రాజీనామా చేశానన్న రాజాసింగ్

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!



- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య
- గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల పంపిణ

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి - మిగతా 2 లో

## పోలీసులు మీతో దురుసుగా మాట్లాడుతున్నారా?




ఒక్కసారి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి చాలు

పోలీసుల పనితీరు తెలుసుకునేందుకు సరికొత్త ఫీడ్‌బ్యాక్ విధానం

5 అంశాలపై అభిప్రాయాలను స్వీకరిస్తున్న పోలీస్‌శాఖ అధికారులు

పౌరులతో దురుసుగా మాట్లాడటం, డబ్బుల కోసం పీడిస్తుండటం లాంటి విమర్శలు కొంతమంది పోలీసులపై ఉంటున్నాయి

ప్రజలతో స్నేహభావంతో ఉండటం తదితరాల కోసం ఆ శాఖ ఉన్నతాధికారులు ఫీడ్‌బ్యాక్ విధానాన్ని తీసుకొచ్చారు

రాష్ట్రంలో నేరాలను అదుపు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నపోలీసు శాఖను మరింత పటిష్ఠం చేసే దిశలో ఆ శాఖ ఉన్నతాధికారులు అడుగులు వేస్తున్నారు. ప్రజలతో స్నేహభావంగా మెలిగేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తున్నప్పటికీ కొన్ని చోట్ల - మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లపై కొన్ని అనుమానాలు ఉన్నాయి



ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పినందున రైల్ రోకోను వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

ఆర్డినెన్స్ తేవాలనుకుంటే 18 నెలలు ఎందుకు ఆగారని ప్రభుత్వానికి నిలదీత

వారం రోజుల పాటు ప్రభుత్వం కార్యాచరణను గమనిస్తామన్న కవిత

## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న
- వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్
- కరీంనగర్‌లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు
- సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు
- తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరారు



## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం



3 గేట్లు ఎత్తి నీటి విడుదల


జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,77,873 క్యూసెక్కులు

మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81,333 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల

పోతిరెడ్డిపాడు నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32 వేల 220 క్యూసెక్కులు విడుదల

## 5 రోజుల్లో "ఆమెకు ఉరిశిక్ష"

- అద్భుతం జరుగుతుందా?
- ప్రాణాలు నిలుస్తాయా?
- యెమెన్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ
- గంటలు గుడుస్తున్నకొద్దీ చావుకు దగ్గర అవుతుండడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు
- సుమారు రూ. 8.5 కోట్లు! "బ్లడ్ మనీ" ఇచ్చేందుకూ ప్రయత్నం
- యెమెన్ దేశంలో రెండు సమాంతర ప్రభుత్వాలు
- దౌత్యపరంగా కొన్ని చిక్కులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది
- ఈ నెల (జూలై) 16న నిమిష ప్రియకు మరణ శిక్ష విధించనున్నట్లు సమాచారం



ఆమె మరణ శిక్షకు రోజులు దగ్గర పడుతున్నాయి. గంటలు గుడుస్తున్నకొద్దీ చావుకు దగ్గర అవుతుండడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మరి, ఏదైనా అద్భుతం జరుగుతుందా? నిమిష ప్రియ ప్రాణాలు నిలబడతాయా? సంతోషంగా భారతదేశానికి తిరిగి వస్తుందా?కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష ప్రియ నర్సు కోర్సు చదివిన తర్వాత 2008లో యెమెన్ దేశానికి వెళ్లింది. అక్కడే ఉద్యోగంలో చేరింది. ఆ తర్వాత 2011లో ఆమె పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఆ దేశంలోనే ఆమె ఒక క్లినిక్ ఓపెన్ చేయాలని నిర్ణయిం చుకున్నారు. అయితే, యెమెన్ దేశ రూల్స్ మేరకు అక్కడి వ్యక్తిని - మిగతా 2 లో

## చదువుకు మించిన ఆస్తి లేదు



నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే

చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత

తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి

అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన


తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతాను

ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామాజిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా - మిగతా 2 లో

# 'జనాభా' భారం కాదు ఆస్తి

- రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు
- జనాభా ప్రత్యుత్పత్తి రేటులో ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలన్న సీఎం
- వికసిత్ భారత్-2047లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల కీలకమని వెల్లడి
- సమ్మిళిత వృద్ధే జనాభా పెరుగుదలకు సరైన మార్గం
- అభివృద్ధి ఉన్న చోటుకి ప్రజలు వలస వస్తారనటానికి హైదరాబాద్ ఓ ఉదాహరణ
- ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985
- జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు
- కొన్ని దేశాల్లో ఎక్కువ మంది పిల్లలు ఉంటే అద్దె,ప్రత్యక్ష నగదు బహుమతి ఇస్తున్నారు
- జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు



జనాభా భారం కాదు, ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుత కాలంలో జనాభా నియంత్రణ కాదు నిర్వహణ అవసరమన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణాదిలో జనాభా తగ్గుదల వల్ల నియోజకవర్గాల పునర్విభజనలో పార్లమెంట్ సీట్లు కూడా తగ్గుతాయనే చర్చ జరుగుతోందన్నారు. జనాభా ప్రత్యుత్పత్తి రేటులో 1.8 శాతంగా ఉన్న ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్-2047లక్ష్య సాధనకు జనాభా పెరుగదల ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. - మిగతా 2 లో

## భాషల పేరిట అడ్డుగోడలొద్దు




- హిందీ నేర్చుకుంటూనే మాతృభాషతో పయనిద్దాం
- భాష నేర్చుకోవడానికి ఆటంకాలు దేనికి
- మరో భాషను అంగీకరించడం ఓటమి కాదు
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ
- రాజ్యభాష స్వర్ణోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి పవన్

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# చదువుకు మించిన ఆస్తి లేదు



లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజాయి ఏరులై పారేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## బీసీ రిజర్వేషన్లపై కొన్ని అనుమానాలు ఉన్నాయి

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం సంతోషకరమని, అయితే తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అందుకే ఈ నెల 17న తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆర్డినెన్స్ జారీ చేసిన వెంటనే రిజర్వేషన్లను అమలు చేయగలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు ఎందుకు వేచి చూసిందని కవిత ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని తాము భావిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తోందని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయని కవిత అన్నారు. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, కాబట్టి తలుచుకుంటే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వవచ్చని అన్నారు. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తప్పులన్నీ కాంగ్రెస్ పైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆమె అన్నారు. బీసీ బిల్లును షెడ్యూల్ -9లో పెట్టాలని, దీని కోసం బీసీ బిడ్డ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని కవిత విజ్ఞప్తి చేశారు. ఆర్డినెన్స్ తీసుకువస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున, ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనించి, అందుకు అనుగుణంగా తాము నిర్ణయం తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# భాషల పేరిట అడ్డుగోడలొద్దు

నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.


# శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,77,873 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వరద నీరు వచ్చి చేరుతోంది. అలాగే ఔట్‌ఫ్లో 1,68,868 క్యూసెక్కులుగా ఉంది. మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81,333 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32 వేల 220 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.9 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 203.89 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. స్పిల్ వే వద్ద నీటిమట్టం ఎగువన 29.300 మీటర్లు ఉండగా దిగువన 20 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 3,72,732 క్యూసెక్కుల వరద నీటిని స్పిల్ వే ఛానల్ ద్వారా తిరిగి గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా గురువారం 7,700 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడికాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గతవారం రోజులుగా పట్టిసీమ పంపుల నుంచి కుడికాలువలోకి 2.1 టీఎంసీలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గోదావరికి వరద : మరోవైపు గోదావరికి వరద పెద్ద ఎత్తున వచ్చి చేరుతోంది. మహారాష్ట్రలోని నాసిక్ పరిసరాల్లో కురిసిన వర్షాలకు నీరంతా దిగువకు రావడంతో వరద ప్రవాహం గణనీయంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 7 గంటలకు భద్రాచలం వద్ద 25.07 అడుగులకు నీటిమట్టం చేరింది. బుధవారం సాయంత్రం 19 అడుగులు ఉన్న వరద 24 గంటల్లో 6 అడుగుల మేర పెరిగింది.

# 'జనాభా' భారం కాదు ఆస్తి

మొదటిపేజీ తరువాయి



రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమ్మిళిత వృద్ధే జనాభా పెరుగుదలకు సరైన మార్గమన్న సీఎం జనాభా పెరుగుదలకు మంచి పాలసీని తీసుకొస్తామన్నారు. అభివృద్ధి ఉన్న చోటుకి ప్రజలు వలస వస్తారనటానికి హైదరాబాద్ ఓ ఉదాహరణ అని గుర్తు చేశారు. వారసత్వంగా వచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జనాభా వద్దనుకునే వారు రోజురోజుకు పెరుగుతుండటం మంచిదికాదన్నారు. ఈ సమస్యను అధిగమించాలని పిలుపునిచ్చారు. సరైన ఆదాయం, ఉద్యోగం లేకపోవడం వల్లే చాలామంది పిల్లలు వద్దనుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. విధానాల్లో మార్పులు ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని సూచించారు. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.12 లక్షలు : యువత ఎక్కువ ఉండే దేశమే అభివృద్ధి చెందుతుందన్న చంద్రబాబు, భారత్‌కు యువతే అత్యంత కీలకమని తేల్చిచెప్పారు. ఎక్కువ మంది పిల్లలు ఉంటే కొన్ని దేశాల్లో అద్దె ఇస్తున్నారు, ప్రత్యక్ష నగదు బహుమతి ఇస్తున్నారని గుర్తు చేశారు. పలు దేశాల్లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నారని తెలిపారు. హంగేరిలో పెద్ద కుటుంబాలకు కార్లు ఇస్తున్నారని సీఎం వివరించారు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే ప్రభుత్వం రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తోందన్నారు. ఏపీలో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం కింద ఒక్కొక్కరికీ రూ.15 వేలు ఇస్తున్నామని సీఎం వెల్లడించారు. "1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. గతంలో నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా. ఇప్పుడు నేనే జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. జనాభాను సానుకూల అంశంగా భావించే రోజులు వచ్చాయి. తెలుగువారు అగ్రస్థానంలో : జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. గతంలో జనాభా నియంత్రణకు ఎక్కువ శ్రద్ధ పెట్టామని గుర్తు చేశారు. వివిధ విధానాలు తగిన ఫలితాలు రానప్పుడు వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# 5 రోజుల్లో "ఆమెకు ఉరిశిక్ష"



మొదటిపేజీ తరువాయి

వ్యాపార భాగస్వామిగా చేసుకుంది. అతని పేరు తలాల్ అదిబ్ మెహది. వీరిద్దరూ కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ఆరంభించారు. కొంత కాలం క్లినిక్ సజావుగానే సాగింది. ఈ క్రమంలో కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఆమె భర్త, కుమార్తె కేరళని సొంత ఊరికి వచ్చేశారు. నిమిష ప్రియం మాత్రం ఆ దేశంలోనే ఉంటూ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను కంటిన్యూ చేశారు.

**మెహది వేధింపులు :**

ఈ క్రమంలో వ్యాపార భాగస్వామి తలాల్ అదిబ్ మెహది, నిమిష ప్రియను తన భార్యగా చెప్పుకుంటూ ఆమెను వేధింపులకు గురిచేశాడు. అంతేకాదు ప్రియ పాస్‌పోర్టు కూడా లాక్కున్నాడు. దీంతో అతనిపై 2016లో నిమిష ప్రియ పోలీసులకు కంప్లైంట్ చేసింది. కానీ, వారు పట్టించుకోలేదు. దీంతో 2017లో నిమిష ప్రియ పారిపోయేందుకు పథకం వేసింది. మెహదికి మత్తు ఇచ్చి, అతన్నుంచి పాస్‌పోర్టు తీసుకొని వెళ్లిపోవాలని భావించింది. అయితే మత్తు మోతాదు ఎక్కువకావడంతో మెహది ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం అతని మృతదేహాన్ని ఒక వాటర్ ట్యాంక్‌లో పడేసిన నిమిష ప్రియ, అక్కడి నుంచి సౌదీకి పారిపోయేందుకు ప్రయత్నించగా అక్కడి పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఈ కేసును విచారించిన అక్కడి న్యాయస్థానం నిమిష ప్రియకు మరణశిక్ష విధించింది.

**బ్లడ్ మనీ ఇచ్చేందుకు అంగీకారం :**

నిమిష ప్రియ మరణ శిక్ష తప్పించేందుకు కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే "బ్లడ్ మనీ" ఇచ్చేందుకూ ప్రయత్నించారు. ఇలాంటి కేసుల్లో మరణించిన వ్యక్తి కుటుంబానికి పరిహారం చెల్లిస్తే, నిందితులకు క్షమాభిక్ష పెట్టే అవకాశం ఆ దేశంలో ఉంది. ఇందుకోసం చెల్లించే డబ్బునే బ్లడ్ మనీగా పిలుస్తారు. ఈ డబ్బును చెల్లించి, కుమార్తెను విడిపించేందుకు గతేడాది నిమిషప్రియ తల్లి ప్రేమకుమారి ఆ దేశానికి వెళ్లారు. కానీ, ఆమె ప్రయత్నాలు పలు కారణాలతో మధ్యలోనే నిలిచిపోయాయి.

**రూ. 8.5 కోట్లు! :**

మెహది కుటుంబానికి చెల్లించేందుకు నిమిష ప్రియ కుటుంబం సుమారు 40 వేల డాలర్లను సమీకరించింది. అయితే మృతుడి కుటుంబంతో చర్చించేందుకు భారత దౌత్య కార్యాలయం నియమించిన లాయర్ అబ్దుల్ అమిర్ తమను 20 వేల డాలర్లు డిమాండ్ చేసినట్టు నిమిష ప్రియ తల్లి ఆరోపించారు. పలు నివేదికల ప్రకారమైతే నిమిష ఫ్యామిలీ రూ.8.5 కోట్లను మృతుడి కుటుంబానికి చెల్లించేందుకు అంగీకరించినట్టు సమాచారం. అయితే, మెహది కుటుంబం ఎంత డబ్బు ఆశిస్తోందనే విషయంలో క్లారిటీ లేదు.

**దౌత్యపరమైన చిక్కులు :**

నిమిష ప్రియ ప్రాణాలు కాపాడేందుకు భారత ప్రభుత్వం సహకారం అందిస్తోందని ఇటీవల విదేశాంగ శాఖ చెప్పడంతో ఆమె ఉరిశిక్ష అంశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే దౌత్యపరంగా కొన్ని చిక్కులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. యెమెన్ దేశంలో రెండు సమాంతర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి. ఇందులో ఒకటి "ప్రెసిడెన్షియల్ కౌన్సిల్". దీన్ని ప్రపంచం గుర్తించింది. రెండోది "సుప్రీమ్ పొలిటికల్ కౌన్సిల్". ఇది హూతీ రెబెల్స్ ఆధ్వర్యంలోనిది. దీన్ని ప్రపంచం గుర్తించలేదు. ఈ రెండిట్లో "ప్రెసిడెన్షియల్ కౌన్సిల్"తోనే భారత్ దౌత్యపరమైన సంబంధాలు కలిగి ఉంది. నిమిష ప్రియ కేసును యెమెన్ లోని ఒక ట్రయల్ కోర్టు దోషిగా నిర్ధారించి, మరణశిక్ష విధించింది. ఈ తీర్పుకు హూతీ రెబల్స్ ఆధ్వర్యంలోని "సుప్రీం జ్యుడిషియల్ కౌన్సిల్" ఆమోదం తెలిపింది. ప్రపంచం గుర్తించిన "ప్రెసిడెన్షియల్ కౌన్సిల్" అధ్యక్షుడు రషద్ అల్ అలిమి ఈ శిక్షను ఆమోదించారని మరికొన్ని కథనాలు వచ్చాయి. అయితే, మనదేశంలోని యెమెన్ దౌత్యకార్యాలయం మాత్రం ఈ కేసు హూతీ రెబల్స్ ఆధీనంలో ఉందని వెల్లడించింది.

**భారత్ ప్రయత్నాలు :**

నిమిష ప్రియ ప్రాణాలు కాపాడేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, హూతీరెబల్స్ తో అధికారిక దౌత్య సంబంధాలు లేనందువల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది. యెమెన్ దేశంలోని చాలా ప్రాంతాలు హూతీ రెబల్స్ నియంత్రణలోనే ఉన్నాయి. అయినప్పటికీ నిమిష మరణ శిక్షను రద్దు చేయించేందుకు ప్రయత్నిస్తున్నామని భారత అధికారి ఒకరి మీడియాకు వెల్లడించారు. ఈ కేసును నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రియ కుటుంబ సభ్యులతోపాటు, యెమెన్ అధికారులతోనూ నిత్యం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

**16న మరణ శిక్ష :**

ఈ నెల (జూలై) 16న నిమిష ప్రియకు మరణ శిక్ష విధించనున్నట్టు సమాచారం. అంటే మరో 6 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో ఏం జరుగుతుంది? నిమిష ప్రియ ప్రాణాలతో బయట పడుతుందా లేదా? అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. మరి, ఏం జరుగుతుందన్నది చూడాలి.

# టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

మొదటిపేజీ తరువాయి



టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందునే ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు. స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు.

# పోలీసులు మీతో దురుసుగా మాట్లాడుతున్నారా?

మొదటిపేజీ తరువాయి

పోలీసు సిబ్బంది గాడి తప్పుతున్నారన్నరనే అపవాదు ఉంది. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పౌరులతో దురుసుగా మాట్లాడటం, డబ్బుల కోసం పీడిస్తుండటం లాంటి విమర్శలు కొంతమంది పోలీసులపై ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసుల్లో పారదర్శకతను మరింత పెంపొందించడం, విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించడం, ప్రజలతో స్నేహభావంతో ఉండటం తదితరాల కోసం ఆ శాఖ ఉన్నతాధికారులు ఫీడ్‌బ్యాక్ విధానాన్ని తీసుకొచ్చారు. ఐదు అంశాలపై ఫీడ్?బ్యాక్ : పోలీసుల పనితీరును తెలుసుకుంటూ విలువైన సలహాలు, సూచనలను తెలుసుకునేందుకు పౌరుల నుంచి పోలీసు శాఖ కంప్లైంట్, ఎఫ్ఐఆర్, ఈ-చలాన్, పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర ఇలా 5 అంశాలపై అభిప్రాయాలను (ఫీడ్‌బ్యాక్) సేకరిస్తోంది. అందుకు ప్రతీ ఠాణాలో క్యూఆర్ కోడ్ స్కాన్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా పౌరులు ఆన్‌లైన్‌లో పోలీసుల పనితీరుపై తమ అభిప్రాయాన్ని చెప్పొచ్చు. సమస్యలు, కష్టాలను చెప్పుకొనేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే అక్కడి సిబ్బంది పట్టించుకోకపోయినా, లేదా దురుసుగా ప్రవర్తించినా, డబ్బుల కోసం వేధించినా, ఠాణాలో వసతులు లేక అసౌకర్యం కలిగినా పౌరులు తమ స్మార్ట్‌ఫోన్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి కంప్లైంట్ చేయొచ్చు. ప్రజలందరూ ఈ సేవను వినియోగించుకోవాలని పోలీస్? అధికారులు కోరుతున్నారు. తద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెబుతున్నారు.

**ఇలా చేయండి :**

నిర్దేశిత క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్ ద్వారా స్కాన్ చేసి సెల్?ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ తదితర వివరాలను ఎంటర్? చేయాలి.

బీ తర్వాత 5 విభాగాల్లోని ఏదో ఒక అంశాన్ని ఎంపిక చేసుకోవాలి.

బీ సంప్రదించిన ఠాణా(ప్రాంతం), తేదీ, ఆ పోలీస్? స్టేషన్?ను సంప్రదించేందుకు గల కారణాన్ని తెలియజేయాలి.

బీ ఠాణాలో సిబ్బంది ఎలా స్పందించారు? సదుపాయాలు ఎలా ఉన్నాయి? తదితరాల వివరాలు కూడా తెలియజేయొచ్చు.




పోలీసు సేవలపై సంతృప్తిస్థాయిని బట్టి రేటింగును ఇవ్వాల్సి ఉంటుంది.

మీ అభిప్రాయాన్ని వంద పదాల లోపు తెలియజేయాలి.

బీ నిజామాబాద్ జిల్లాలో 33 పోలీస్‌స్టేషన్లు, కామారెడ్డి జిల్లాలో 23 ఠాణాలు ఉన్నాయి.

బాధితులు, పౌరులు క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ విధానాన్ని వినియోగించుకుంటే పోలీసు శాఖ నుంచి మరిన్ని మెరుగైనటువంటి సేవలు పొందేందుకు అవకాశం ఉండటంతో పాటు సరైన న్యాయం జరుగుతుంది. దీనిని సద్వినియోగం చేసుకోవాలి. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం, పోలీసుల పనితీరును తెలిపేందుకు పోలీసు శాఖ క్యూఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని నిజామాబాద్? డివిజన్ ఏసీపీ రాజావెంకట్?రెడ్డి తెలిపారు. దీని వల్ల సాధారణ పౌరుడు సైతం పోలీసు సేవల తీరుపై తన అభిప్రాయాన్ని పంచుకోచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత మెరుగైనటువంటి సేవలు అందించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలి ఆయన కోరారు.

# రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ హైకమాండ్



మొదటిపేజీ తరువాయి : తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు బీజేపీతో అనుబంధం తెగిపోయింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన చేసిన రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి రాజాసింగ్ తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని... అందుకే పార్టీకి రాజీనామా చేశానని రాజాసింగ్ పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల సుచిత్ర బ్రాంచ్

## స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం – గ్రీన్ ఇండియా మిషన్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ సేన న్యూస్ : కొంపల్లి జోన్ ,సుచిత్ర బ్రాంచ్ లో జులై 7వ తేదీన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో చెట్లను నాటి పచ్చదనం పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల చేత ర్యాలీని నిర్వహించి మొక్కలు పెంచడం పట్ల అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏ.జీ.యం రమణారావు మాట్లాడుతూ ,మొక్కలను నాటి వాటిని సంరక్షించడమే మన భవిష్యత్తు తరం కోసం పెట్టె గొప్ప పెట్టుబడి అని అన్నారు. శ్రీ చైతన్య భావితరానికి స్ఫూర్తిగా మారుతుందని ఆయన ప్రశంసించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని చెప్పారు .ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి జోన్ ఏ.జీ.యం రమణారావు ,ఆర్. ఐ. చక్రి , కొంపల్లి జోన్ కోఆర్డినేటర్స్ రవి కుమార్ , బ్రాంచ్ ప్రిన్సిపల్ భావన ,అకడమిక్ డీన్ వెంకట్ , సి అండ్ ఐకాన్ ఇంచార్జ్ దుర్యోధనారావు పాల్గొన్నారు.

# జిల్లా పశువైద్యశాలల్లో డాక్టర్ రవీందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ





**రాజన్న సిరిసిల్ల,జూలై 11 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్)** : జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి జిల్లాలోని పలు పశువైద్యశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విలాసాగర్, బోయినపల్లి, వేములవాడ పశువైద్యశాలలను, అలాగే కోరం, నూకలమర్రి, శాత్రాజుపల్లి సబ్ సెంటర్లను ఆయన సందర్శించారు.ఈ తనిఖీల్లో డాక్టర్ రవీందర్ రెడ్డి ఉద్యోగుల పనితీరును, సమయపాలనను పరిశీలించారు. ఉద్యోగులు విధిగా సమయపాలన పాటించాలని, రైతుల పశువులకు సమర్థవంతమైన చికిత్స సేవలను అందించాలని సూచించారు. అంతేకాకుండా, రైతులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ఆట పాట విస్తృత ప్రచారం

## కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 11 :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరా మహిళా పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యంలో, ఇందిరా మహిళా శక్తి పథకాల పై జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ,ఆట పాటల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే గొప్ప ఉద్దేశంతో , ప్రభుత్వం ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలలో సాధికారిత సాధించాలని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.బస్సులు, పెట్రోల్ బంకులు,హోటళ్లు, మహిళ క్యాంటీన్ లు వంటి వ్యాపార రంగాలలో భాగస్వాములుగా రాణిస్తున్నట్లు వివరించారు. మహిళలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందిర మహిళా శక్తి పథకాలను వినియోగించుకునేలా సమాచారాన్ని గ్రామ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 11** : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అన్నారు. గురువారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి, మార్గం సుగమం చేయడానికి మొదటి చర్యగా ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది ఉమ్మడి జిల్లా పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 11 :** రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడించారు. శుక్రవారం సంస్థ గత ఎన్నికల పై కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అడెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, ఏఐసీసీ నాయకులు ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. పార్టీ మండల ,బ్లాక్ , పట్టణ అధ్యక్షుల నుంచి రానున్న ఎన్నికల్లో పోటీ చేసే వారి నుంచి దరఖాస్తుల స్వీకరించారు. సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఎమ్మెల్యేకు రెండేసి చొప్పున నామినేట్ పదవులు ఉంటాయి అని, ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సందర్భంగా బీర్ల మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, కష్టపడ్డ కార్యకర్తకు ఏదో విధంగా పార్టీ అండగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం ముందుండాలని కోరారు. మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు మాజీ కౌన్సిలర్ లు , పట్టణ బ్లాక్ మండల పార్టీ అధ్యక్షులు, కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగేళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ , పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజ్, గుండాల మాజీ జెడ్ పి టి సి కొక్కొండ యాదగిరి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సామల రవీందర్, గోలి పింగళి రెడ్డి, సత్తిరెడ్డి ,పాశం ఎంపీపీ నూతి రమేష్ , మల్లేష్ యాదవ్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ ,శివకుమార్, బత్తిన్ జితేందర్ గౌడ్, ప్రెసిడెంట్ సేవాదళ్ గుమ్మడేల రమేష్, సిరికొండ శివకుమార్, బర్రె నరేష్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లా దర్గా హరి ప్రసాద్ ,మాజీ కౌన్సిలర్ ప్రదీప్ ,ఎంపీ యువసేన అధ్యక్షుడు శ్రీనివాస్ ఎస్సీ సెల్ పులిగిల్ల బాలయ్య, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎలిమినేటి సురేష్ , జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తరఫున స్వాగతం పలికారు .నామినేట్ పదవుల లో సేవాదళ్ కి సముచితమైన స్థానం కల్పించాలని కోరారు . జిల్లా అధ్యక్షుడు సామల రవీందర్ తరఫున నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్షలు, జరిమానాలు,24 మందికి జరిమానాలు.
- మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్ కి 20 రోజుల జైలు శిక్ష,10,000 రూపాయల జరిమాన.
- మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన జైలు శిక్ష,జరిమానా తప్పదు.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.



**వేములవాడ,జూలై 11 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000 రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గురికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు,ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,ఐదు గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కాని,ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్,రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణను కించపరిచిన ఆంధ్ర మాధవ్ క్షమాపణలు చెప్పాలి

## – కంచర్ల రవి గౌడ్ డిమాండ్

**రాజన్న సిరిసిల్ల,జూలై 11 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్)** : తెలంగాణ రాష్ట్రాన్ని దేశ పటంలో విస్మరించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు మాధవ్ క్షమాపణలు చెప్పాలని కంచర్ల రవి గౌడ్ తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, ఏపీ మంత్రి నారా లోకేష్‌కు ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ బహూకరించిన తెలంగాణ లేని దేశ చిత్రపటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా తెలంగాణను విస్మరించడమేనని, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రజలను, ఉద్యమకారులను కించపరచడమేనని అన్నారు.రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతున్నప్పటికీ, తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలపై బీజేపీ, టీడీపీ నేటికీ కుట్రలు, దాడులు చేస్తూనే ఉన్నాయని రవి గౌడ్ ఆరోపించారు. ఒకవైపు గోదావరి, కృష్ణా జలాలను దోచుకోవడం, మరోవైపు భారతదేశ చిత్రపటం నుండి తెలంగాణ పేరును విస్మరించడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమరవీరులను అగౌరపరచడమేనని అన్నారు.తెలంగాణకు ఎప్పుడూ శ్రీరామరక్ష తమ కేసీఆర్,కేటీఆర్ అని రవి గౌడ్ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు కూటములుగా ఏర్పడి తెలంగాణను చిన్నచూపు చూస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి, తెలంగాణ అంటే ఏంటో వారికి తిరిగి చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం అనిల్ గౌడ్, వద్లూరి సాయి, సూర్య, ఎస్.కె. అఫ్రోచ్, వెంకటేష్, ఎండి. అజ్జు, తిరుమలే రాకేష్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి...

- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల,జూలై 11 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్)** : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్,వేములవాడ నాంపల్లి క్రాస్ రోడ్, అనుపురం , ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు,



ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌లో గందరగోళం

## కుటుంబంలోనే సమన్వయ లోపం పార్టీకి శాపమా?

వెంకట భూవ
య్య సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ 9848559863



తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణలో రాజకీయాలు ఎప్పుడు, ఎలా మలుపు తిరుగుతాయో చెప్పడం కష్టం. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశం లిభారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లిలో తీవ్ర అంతర్గత సంక్షోభానికి దారితీసింది. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) గా ఉన్న పార్టీ, బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ జాగృతి కార్యకలాపాలు, వాటికి అనుసంధానంగా వచ్చిన ప్రకటనలతో గందరగోళంలో కూరుకుపోయింది. తెలంగాణ జాగృతి ఇచ్చిన 'రైలు రోకో' పిలుపుతోనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ప్రకటన చేసిందని, ఇది తమ మొదటి విజయమని సంబరాలు చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో పెద్ద చర్చకు దారితీసింది. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు, ఒకవైపు కేటీఆర్ మరోవైపు కవిత... ఈ ఇద్దరిలో ఎవరి మాట వినాలి, ఎవరి దారి సరైంది అనే సందేహం పార్టీ కార్యకర్తలలో బలంగా నాటుకుపోయింది. ఈ అంతర్గత సమన్వయ లోపం పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని పలువురు బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో సమన్వయం లేకపోతే, పార్టీ భవిష్యత్తుకు నష్టం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

**తెలంగాణ జాగృతి సంబరాలు, కవిత వ్యాఖ్యలు: అగ్నికి ఆజ్యం**

బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ జాగృతి చేపట్టిన కార్యక్రమాలు, ఆ తర్వాత జరిగిన పరిణామాలు బీఆర్ఎస్‌లో అంతర్గత రాజకీయాలను మరింత జఠిలం చేశాయి. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ జాగృతి 'రైలు రోకో'కు పిలుపునిచ్చింది. ఈ పిలుపు ఇచ్చిన వెంటనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సానుకూల నిర్ణయం ప్రకటించింది. దీన్ని తెలంగాణ జాగృతి తమ తొలి విజయంగా ప్రకటించుకోవడమే కాకుండా, ఈ విజయంపై పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంది. ఈ సంబరాల్లో భాగంగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, సీఎం కేసీఆర్ కుమార్తె కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో అనూహ్యమైన కలకలాన్ని రేపాయి. "తాము ఇచ్చిన పిలుపుతోనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుంది" అని కవిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో వివిధ వర్గాల మధ్య తీవ్ర అపోహలు, అపనమ్మకాలను సృష్టించాయి. పార్టీ మొత్తం కృషిని తగ్గించి చూపినట్లుగా చాలా మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు భావించారు. ఇది వారిలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది, ఎందుకంటే ప్రభుత్వ నిర్ణయం కేవలం ఒక ప్రజా సంఘం పిలుపు వల్ల వచ్చిందని చెప్పడం పార్టీ విధానాలను, కృషిని తక్కువగా చూపినట్లయింది.



**కేటీఆర్ %జం% కవిత: నాయకత్వ సమన్వయ లోపమా?**

బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ మరియు కవిత ఇద్దరూ కీలకమైన పాత్రలు పోషిస్తున్నారు. కేటీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, మంత్రిగా ప్రభుత్వ వ్యవహారాల్లోనూ, పార్టీ కార్యకలాపాల్లోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, ఒక ప్రజా సంఘం తరఫున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై కవిత చేసిన వ్యాఖ్యలు ఈ ఇద్దరి మధ్య నాయకత్వ సమన్వయ లోపాన్ని స్పష్టంగా చాటి చెప్పాయని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక నాయకులు వేర్వేరు గళాలు వినిపించడం, ఒకరు పార్టీ నిర్ణయాన్ని తమ వ్యక్తిగత లేదా తమ సంఘం విజయంగా ప్రకటించుకోవడం పార్టీ కార్యకర్తల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. "కవిత ఒక వైపు, కేటీఆర్ మరో వైపు, మరి పార్టీ దారి ఎటువైపు?" అనే ప్రశ్న కార్యకర్తలలో బలంగా నాటుకుపోయింది. ఇది నాయకత్వ సంక్షోభానికి దారితీస్తుందేమోనన్న ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఒక పార్టీలో, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి వచ్చిన కీలక నాయకుల మధ్య ఇలాంటి సమన్వయ లోపం పార్టీకి తీవ్ర నష్టం చేకూరుస్తుందని,

**పార్టీకి నష్టమా? నాయకుల ఆందోళన**

పార్టీలో నెలకొన్న ఈ పరిస్థితి పట్ల పలువురు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో సమన్వయం లోపిస్తే, అది పార్టీ కార్యకర్తలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత దెబ్బతింటాయని, ఇది రాబోయే ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు భయపడుతున్నారు. "ఒకే కుటుంబంలో సమన్వయం లేకపోతే, కార్యకర్తల్లో ఎలా ఉంటుంది?" అని కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ రకమైన అంతర్గత కుమ్ములాటలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయని, ప్రజల్లో పార్టీ పట్ల అపనమ్మకాన్ని పెంచుతాయని వారు వాదిస్తున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**ముధోల్:జూలై 11:తెలంగాణ సేన న్యూస్. :** ఉదయం 08గంటల నుండి 12గంటల వరకు కుబీర్ మండల కేంద్రంలోని పార్డి బి గ్రామంలో కొత్తూరు శంకర్ నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఈరోజు పార్డి బి గ్రామానికి భైంసా డాక్టర్ అసోసియేషన్ బృందం రావడం జరిగింది అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి బడుగు బలహీనవర్గాల చెందిన ప్రజలు పెద్దపెద్ద నగరాలకు వెళ్లి అక్కడ జబ్బును చూపించుకోలేని స్థితిలో ఉన్న వారికోసం అదే విధంగా వర్షాకాలం సందర్భంగా దగ్గు జలుబు సర్ది చిన్నపిల్లలకు ఆడవాళ్లకు అదేవిధంగా కీళ్ల నొప్పులు కడుపునొప్పి అదే విధంగా ఆడవాళ్లకు సంబంధించిన జబ్బులు గర్భిణీ స్త్రీల కోసం కాలేయం కోసం క్యాన్సర్ వ్యాధి కోసము ప్రత్యేకమైనటువంటి డాక్టర్లు విచ్చేయుచున్నారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భైంసా డాక్టర్ అసోసియేషన్ కార్యదర్శి కుమార్ యాదవ్ గారు తెలపడం జరిగింది. డాక్టర్ ముత్యం రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి అవకాశం మళ్ళీ రాదు ఉచితంగా రక్త పరీక్ష షుగర్ టెస్ట్ నిర్వహించబడి మందులు ఇవ్వబడతాయని తెలపడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి మూడవ నమ్మకాలపైన అపోహాలు లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మీకు వచ్చిన జబ్బులను పరీక్షించి తగిన మందులు ఇవ్వబడతాయని డాక్టర్ నాగేష్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు శంకర్ గారు గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వాళ్ళు ఏలాంటి జబ్బులకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంచుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా. పార్డి బి గ్రామ బిజెపి యువ నాయకుడు. మడి ప్రవీణ్. మాజీ జెడ్పిటిసి వాంకరే మోహన్. డిగ్రీ కళాశాల డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి పాపిన్వార్ మనోజ్. ఆలయ కమిటీ మెంబర్ బిజం సంతోష్. పారమూర్ నారాయణ్. మాజీ సర్పంచ్ రాజన్న. గోవర్ధన్. శివలింగం తదితరులు పాల్గొనడం జరిగింది

## ఆలేరు వాసి ఒగ్గు క్రిస్టఫర్ కు డాక్టరేట్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ జూలై 11 :** ఆలేరు వాసి ఒగ్గు క్రిస్టఫర్ ఆల్ ట్రూత్ బైబిలు థియోలాజికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ను అందుకున్నారు." ప్రార్థన టాపిక్" లో పి హెచ్ డి చేసినందుకు గాను మంగళవారం విశ్వవిద్యాలయ విజయవాడ బ్రాంచ్ లో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ లో ఆర్చ్ , బిషప్, డైరెక్టర్ డాక్టర్ వేల్పుల అబ్రహం, బిషప్ , రిజిస్టర్ డాక్టర్ సుంచు ప్రకాష్ లు పట్టాను ప్రధానం చేశారు. సందర్భంగా ఆత్మీయులు అభిమానులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ అమలుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు తో నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,

### ఉమ్మడి నల్లగొండ పార్టీ ఇంచార్జ్ ఎస్ఎస్ సంపత్ కుమార్

### బాణ సంచాలు పేల్చి స్వీట్ల పంపిణీ

### సంబరాలలో కాంగ్రెస్ శ్రేణులు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 11. :** బీసీల రిజర్వేషన్ లు అమలు కై క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భువనగిరిలో సంబరాలు చేసుకున్నారు.శుక్రవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , ఏఐసీసీ కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ఏ సంపత్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాణాసంచా కాల్చారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ చేసిన తీర్మానం, ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా అమలుకు ప్రక్రియ ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయం అని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తున్నారని బీసీలను మిగతా రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేసాయని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయానికి కట్టుబడి నిర్ణయం తీసుకున్నదని అన్నారు.ద

## ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా** యువజన విభాగం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు శుక్రవారం గజ్వేల్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు,ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్ సీ సంతోష్ కు శాలువాతో సత్కరించి, యాగగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి స్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ సీ సంతోష్ తాత రాజయ్య, రాజకీయ వారసత్వం , తండ్రి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి అడుగు జాడల్లో నడుస్తూ యువత క్రీడల్లో రాణించాలని వారికి అండగా నిలుస్తూ ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎన్ సీ సంతోష్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 11 :** బీకమలాపురం మండల కేంద్రంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశానుసారంతో పలు ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్.... ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, సముద్రాల కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు గౌడ్, కంభంపాటి ప్రసాద్, చందుపట్ల నరసింహారెడ్డి ,ముస్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు ఇద్దరు కొడుకులు ఏనుగులు సార్ ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాకు నీడ కల్పించిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపినారు

## ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు శుక్రవారం హైదరాబాద్ లో ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అలాగే వారు త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

# పటిష్టమైన నిఘా తో డ్రగ్స్ పై ఉక్కుపాదం

### అధికారులు సమన్వయ కృషి తో మాదకద్రవ్యాల రహిత జిల్లా గా మార్చాలి

### సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు రాకుండా చెక్ పోస్టులు

### విద్యా సంస్థల పరిసరాలలో పటిష్టమైన చర్యలు

### జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించాలి

### అమ్మకాలపై ప్రత్యేక నిఘా, మూలాల లో సహా గంజాయి రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు

### తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే అవగాహన కార్యక్రమాలు

### కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 11. :** పటిష్టమైన నిఘా ఏర్పాట్లతో డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలని, కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంక్ష్ యాదవ్ తో, మాదకద్రవ్యాల నియంత్రణపై ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ , ఎక్సైజ్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, వైద్య, విద్య, అటవీ, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ,డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి అని కోరారు.యువత, విద్యార్థులు,ప్రజలు గంజాయి బారిన పడకుండా, అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు .గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ,కాపాడుకునేందుకు వాటి వల్ల రాబోయే రోజులలో కలిగే నష్టాలపై వివరించాలి అని సూచించారు.ప్రధానంగా విద్యా సంస్థలు,పాఠశాలలు, కళాశాలలు పరిసరాలలో దృష్టి కేంద్రీకరించాలని, భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందనే విషయాలను యువతకు అర్థమయ్యేలా బోధించాలి అన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు గంజాయి పదార్థాలు రవాణా జరగకుండా , అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి పంట సాగు ను గుర్తించాలన్నారు. , అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాల తో సహా గంజాయి రవాణా జరగకుండా పటిష్టంగా నిరంతర నిఘా చర్యలు తీసుకోవాలని అందుకు అధికారులు దృష్టి సారించాలన్నారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని వివరించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్తును నాశనం చేసే గంజాయి పై ఆలోచనలు కలిగించే అవగాహన కార్యక్రమాలు రూపొందించాలి అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో లో చదివే పిల్లలకు డ్రగ్స్ పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే గ్రామాలలో కళారూపాల తో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి అన్నారు.

**మాదక ద్రవ్యాల బారిను పడకుండా అందరి సహకారం :డిసిపి అక్షాంక్ష్ యాదవ్**

ద

అందరి సహకారంతో డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు, ప్రణాళిక రూపొందించుకొని సమన్వయంతో పని చేయాలని డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ సూచించారు.

సంబంధిత అధికారులు కార్యచరణ రూపొందించుకోవాలన్నారు . డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు . జిల్లా లోని పాఠశాలలు, కళాశాలల్లో, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.

కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, జిల్లా అధికారి మనో , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.

### .ప్రణవ్..

### - చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?

### - చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.

### - అర్హులైన వారికి దఫల వారిగా ఇందిరమ్మ ఇళు ,,.లబ్ధిదారులకు అండగా ఉంటాం.

### - 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది.

### - పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా నియోజకవర్గంలో ఇవ్వకుండా ఇప్పుడు ధర్నాలా?

### - సోషల్ మీడియా మీద ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల సమస్యలపై లేదు.

### - నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.

### - స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 11**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎం చెక్కులు అందజేయనున్నామని అందులో భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు.అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా,రెండేళ్ల ఎమ్మెల్సీగా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచే సోయి కౌశిక్ రెడ్డికి లేక ఇప్పుడు ధర్నాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఇల్లందుకుంట మండల కేంద్రంలో చెక్కులు అందజేసిన ప్రణవ్..ఇల్లందుకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్ధిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని,అర్హులైన అందరికి ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు.

## భారత్ సేవా విభూషణ్, జాతీయ అవార్డు అందుకున్న బెల్లి జనార్ధన్ యాదవ్




**చిక్కడపల్లి, జూలై 11 :** మాజీ సైనికుడు, సామాజిక సేవకుడు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సినీ నటుడు, నిర్మాత బెల్లి జనార్ధన్ యాదవ్ కు మనం ఫౌండేషన్ సంస్థ 'భారత్ సేవా విభూషణ్ జాతీయ అవార్డు 2025' ను అందజేసింది. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని త్యాగరాయ గాన సభ హాలులో జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు రాజేంద్ర కుమార్, డాక్టర్ చక్రవర్తి, దైవజ్ఞ శర్మ లు ఆయనను ఘనంగా సన్మానించి, అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జనార్ధన్ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని అన్నారు. 20 ఏళ్లపాటు భారత సైన్యంలో పనిచేసి, ఆపరేషన్ విజయ్, ఆపరేషన్ రక్షక్ లాంటి సైనిక ఆపరేషన్ లలో పాల్గొని దేశానికి తన వంతు బాధ్యతగా సేవలను నిర్వర్తించారని కొనియాడారు. గత 9 ఏళ్లుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి చదువు ప్రాముఖ్యత, సమయపాలన, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ, నిరుద్యోగ యువకులకు సరైన దిశా నిర్దేశం చేస్తున్న జనార్ధన్ యాదవ్ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

## సైడ్ డ్రైనేజీ మరమ్మత్తు చేయాలి



నర్సంపేట తెలంగాణ సేన : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ గుడి వెనుక రెండో వీధిలో గత కొన్ని సంవత్సరాల నుండి సీసీ రోడ్డు పైకి సైడ్ డ్రైనేజ్ వాటర్ వచ్చి గల్లీ ప్రజలు విష జ్వరాలు వస్తున్నాయని మున్సిపల్ అధికారులు డ్రైనేజీ తీయడం లేదు రోడ్డు శుభ్రం చేయడం లేదు అని కాలనీవాసులు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం తో చర్చించినారు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సిసి రోడ్ మరియు డ్రైనేజీ పోసేటప్పుడు వాటి ఎత్తుపల్లాలు చూసి పొయ్యవలసిన బాధ్యత కానీ ఈ రోజు ఆ గల్లీ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఆ మురికినీరులోనే వారి ప్రయాణం జరుగుతుంది ఏ మునిసిపల్ అధికారులకు చెప్పిన వస్తాం చేస్తాం అని చెప్పి పోవడమే జరుగుతుంది కావున కౌన్సిలర్ గారు మీరేనా దీన్ని ఈ మురికి సీసీ రోడ్డు పైన ఒక చెరువు లాగా ఉంది ఇప్పటికైనా ఈ బాధ నుండి విముక్తి కలిగించగలరని కోరుచున్నాము గల్లీ వాసులు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కేటాయించడం పై హర్షం వ్యక్తం చేసిన చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తెలంగాణ సేన జూలై 11 :** శుక్రవారం రోజున చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరథీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్ అధ్యక్షన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిన్నగూడూరు మండల అధ్యక్షుడు మారబోయినా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తోనే నిరుపేద ప్రజాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% స్థానిక ఎలక్షన్లో కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మారోమరి ప్రజల పక్షాన నిరుపేదలకు న్యాయం వెపు ఉంటుందని దేశంలో ఏ పార్టీ చేయలేని పని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేయడం,శుభపరిణామని దేశంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పని కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని రాబోయే స్థానిక ఎలక్షన్లో బీసీలకే అత్యధికంగా రిజర్వేషన్ కల్పించడంపై పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు కూడా పెదాలకు ఇవ్వలేదుని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇస్తున్న సందర్భంగా రేవంత్ రెడ్డి గారికి డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్రా నాయక్ గారికి చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ తరుపున అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల బిక్షపతి, చిన్నగుడురు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాన నాగేష్, కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ సెల్ నాయకులు పట్ల కిరణ్, ఆదాం, గాడిపెల్లి జివన్, అనిల్,రామన్న,జినక శేఖర్, శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొబ్బరినూనె..**

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

**జొజొబా ఆయిల్..**

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

**ఆముదం..**

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.


**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.
ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్‌ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**


క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్‌ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.



**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**

డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.

# వంతారా ఎంతో వింతేరా..!

















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ొ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థ్రైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్‌ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!


# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాష్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలసిందే. అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్తున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకమునుపే దేశ రాజ్యాంగాన్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మొహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబుద్రీపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను తీసేసి కొనసాగించగలిగితే, ఈ జట్టులో అధికారంలో లేకపోయినా సరే మిగతా ప్రాంతీయ పార్టీలు, సంఘాలు, మేధావులను భాగస్వామ్యులుగా మార్చగలిగితే మంచిది.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..




రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు



'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటిని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

# రైల్వే టికెట్ క్యాన్సిలేషన్.. ప్రయాణికులకు ఊరట!



రైల్వే టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీల విషయంలో ప్రయాణికులకు ఊరట కలగనుంది. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కన్ఫర్మ్ కానప్పుడు లేదా క్యాన్సిల్ చేసినప్పుడు ప్రయాణికులకు ఛార్జీలను రీఫండ్ చేసేటప్పుడు కోత విధించే 'క్లరికేజ్' (క్లరికల్ ఛార్జీలు)ను తగ్గించడం లేదా మాఫీ చేసే అవకాశాన్ని రైల్వే శాఖ పరిశీలిస్తోంది.ప్రస్తుతం రిజర్వ్‌డ్ ఏసీ, నాన్ ఏసీ టికెట్లకు రూ.60, అన్‌రిజర్వ్‌డ్ సెకండ్ క్లాస్ టికెట్లకు రూ.30 వాటిని క్యాన్సిల్ చేసుకున్నప్పుడు క్లరికల్ ఛార్జీల కింద మినహాయించుకుని మిగిలిన మొత్తం రీఫండ్ చేస్తున్నారు. ఐఆర్‌సీటీసీ వెబ్సైట్ ద్వారా క్యాన్సిల్ చేసిన టికెట్లతో సహా అన్ని వెయిటింగ్ లిస్ట్ టికెట్లను క్యాన్సిల్ చేసుకున్నప్పుడూ ఈ ఛార్జీలు వసూలు చేస్తున్నారు.దీనిపై ప్రాథమిక చర్చలు ప్రారంభమైనట్లు సమాచారం. రైల్వే ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే టికెట్ క్యాన్సిల్‌చేసుకునే ప్రయాణికులకు ముఖ్యంగా వెయిటింగ్ లిస్ట్ టికెట్లతో ఉన్న ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే టికెట్ కన్‌ఫర్మ్ కాకపోతే ఆటోమేటిక్‌గా క్యాన్సిల్ అవుతుంది. ఇందులో వారి ప్రమేయం ఏ మాత్రం ఉండకపోయినా ఛార్జీలు పూర్తిగా రీఫండ్ కాకుండా క్లరికేజ్ రూపంలో రైల్వే కోత విధిస్తోంది.ఇటీవలి సంవత్సరాల్లో ఎక్కువ మంది ప్రయాణికులు కౌంటర్ల నుండి కాకుండా ఆన్‌లైన్లో టికెట్లు బుక్ చేసుకోవడంతో టికెటింగ్ కోసం రైల్వే నిర్వహణ ఖర్చులు తగ్గాయని, దీన్ని పరిగణనలోకి తీసుకొని ఛార్జీలను తగ్గించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రైల్వే వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు రైల్వేకు చెందిన టికెటింగ్ అండ్ క్యాటరింగ్ విభాగమైన ఐఆర్‌టీసీ ఏసీ టికెట్లపై రూ.30, నాన్ ఏసీ టికెట్లపై రూ.15 కన్వీనియన్స్ ఫీజు వసూలు చేస్తోంది. కానీ టికెట్ క్యాన్సిల్ అయినప్పుడు క్లరికేజ్ ఆదాయం మొత్తం రైల్వేకు వెళ్తోంది.

# తమ కంపెనీలో తామే వాటాలు కొంటున్నారు!




బ్రాడ్‌క్యాస్టింగ్ రంగ దిగ్గజం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్(జీల్)కు ప్రమోటర్లు పెట్టుబడులు సమకూర్చనున్నారు. తద్వారా తమ వాటాను పెంచుకోనున్నారు. ప్రమోటర్ గ్రూప్ సంస్థల నుంచి రూ. 2,237 కోట్లకుపైగా నిధులు సమీకరించనున్నట్లు జీల్ తాజాగా పేర్కొంది. దీంతో కంపెనీలో ప్రమోటర్ల వాటా 18.4 శాతానికి బలపడనుంది. తాజాగా నిర్వహించిన సమావేశంలో పూర్తిగా మార్పిడికి వీలయ్యే 16.95 కోట్లకుపైగా వారంట్లను జారీ చేసేందుకు బోర్డు అంగీకరించినట్లు కంపెనీ వెల్లడించింది. ప్రిఫరెన్షియల్ పద్ధతిలో ఆల్టిలిస్ టెక్నాలజీస్, సన్‌బ్రైట్ మారిషస్ ఇన్వెస్ట్‌మెంట్స్, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు వారంట్లను జారీ చేయనున్నట్లు తెలియజేసింది. ప్రమోటర్ల నుంచి అందుకోనున్న పెట్టుబడుల ద్వారా కంపెనీ ప్రధాన బిజినెస్ విభాగాలలో మరింత పటిష్టంకానున్నట్లు పేర్కొంది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలలో వృద్ధి అవకాశాలను అన్వేషించనున్నట్లు తెలియజేసింది.

**ఒక్కో వారంట్‌కు రూ.132 ధరలో..**

ఒక్కో వారంట్‌కు రూ. 132 ధర చొప్పునప్రమోటర్లకు 16,95,03,400 వారంట్లను జీల్ జారీ చేయనుంది. తద్వారా నగదు రూపేణా రూ. 2,237.44 కోట్లు లభించనుండగా.. కంపెనీలో ప్రమోటర్ల వాటా 18.39 శాతానికి చేరనున్నట్లు జీల్ వివరించింది. కాగా.. సెబీ మార్గదర్శకాల ప్రకారం వారంట్‌ను రూ. 128.58 ధరలో కేటాయించవలసి ఉన్నప్పటికీ బోర్డు రూ. 3.42 ధర అధికంగా నిర్ణయించింది. ఇందుకు ప్రమోటర్లు సైతం అంగీకరించినట్లు కంపెనీ వెల్లడించింది. ఇష్యూ ధరలో ప్రమోటర్లు ముందస్తుగా 25 శాతం(రూ. 33) ధర చెల్లించనున్నారు. వారంట్లను అలాట్‌మెంట్ నుంచి గరిష్ఠంగా 18 నెలల్లోగా ప్రమోటర్లు షేర్లుగా మార్పిడి చేసుకునేందుకు వీలుంటుంది.

# ఐపీవోకి వస్తోన్న సోలార్ కంపెనీ



సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ రేజాన్ సోలార్ తాజాగా పబ్లిక్ ఇష్యూకి సిద్ధమవుతోంది. రూ. 1,500 కోట్ల సమీకరణకు సంబంధించి ఈ నెలాఖరు నాటికి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని సమర్పించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐపీవో నిర్వహణ కోసం కంపెనీ ఇప్పటికే పలు దిగ్గజ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులను నియమించుకుంది.తాజాగా షేర్ల జారీ ద్వారా సమీకరించే నిధులను కార్యకలాపాల విస్తరణకు కంపెనీ వినియోగించుకోనున్నట్లు సమాచారం. 2017లో ఏర్పాటైన రేజాన్ సోలార్ దేశీయంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న సోలార్ పీవీ మాడ్యుల్స్ తయారీ సంస్థల్లో ఒకటిగా ఉంది. సంస్థవెబ్‌సైట్ ప్రకారం గుజరాత్‌లోని కారంజ్, సావా ప్లాంట్లలో 6,000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని సాధించింది. కంపెనీ ఇటీవల

# ఒక్క ఉద్యోగం.. 14 రౌండ్ల ఇంటర్వ్యూ!





బెంగళూరులోని ఓ ప్రముఖ ఐటీ కంపెనీలో డెవలపర్ ఉద్యోగం కోసం 14 రౌండ్ల ఇంటర్వ్యూ క్లియర్ చేశానని ఓ మహిళ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. విప్రో క్యాంపస్‌లో ఉన్న ఫొటోలతో పాటు కంపెనీ లోగోను చూపిస్తూ అంతరా మండల్ అనే మహిళ ఇన్‌స్టాగ్రామ్ థ్రెడ్‌లో వివరాలు షేర్ చేశారు.ధ్రువీకరణ కోసం ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె తన ఆఫీస్ ఐడీ కార్డు కూడా పోస్ట్ చేశారు. ఉద్యోగం కోసం ఏకంగా 14 రౌండ్ల ఇంటర్వ్యూ పూర్తి చేసి కొలువు దక్కించుకున్నట్లు ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. '14 రౌండ్ల ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించి చివరకు విప్రోలో డెవలపర్ పొజిషన్‌కు ఎంపికయ్యాను. మీ నిద్రలో వచ్చేవి కలలు కావు.. మిమ్మల్ని నిద్రపోనివ్వనివే

# జేపీఎల్ దివాలా పరిష్కార ప్రణాళికకు డెడ్‌లైన్ పొడిగింపు



జదివాలా చట్టం కింద చర్యలు ఎదుర్కొంటున్న జైప్రకాష్ అసోసియేట్స్ (జేపీఎల్) పరిష్కార ప్రణాళిక దాఖలుకు ఆఖరు తేదీని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు జూన్ 24కి పొడిగించాయి. బిడ్డర్ల విజ్ఞప్తి కారణంగా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. ఆఖరు తేదీ పొడిగింపును రుణదాతల కమిటీ (సీవోసీ) ఆమోదించినట్లు జేపీఎల్ తెలిపింది. వాస్తవానికి ఈ గడువు జూన్ 9తో ముగియాలి. అయితే, పలువురు బిడ్డర్లు పరిష్కార ప్రణాళికను సమర్పించేందుకు మరింత గడువు కావాలని కోరడంతో సీవోసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వివరించింది. సుమారు 25 కంపెనీలు జేపీఎల్‌ను దక్కించుకోవడంపై ఆసక్తిగా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, వేదాంత, పతంజలి ఆయుర్వేద, జీఎంఆర్ బిజినెస్ అండ్ కన్సల్టెన్సీ మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయి. రియల్ ఎస్టేట్, సిమెంట్ తయారీ, ఆతిథ్యం తదితర రంగాల్లో జేపీఎల్ కార్యకలాపాలు సాగిస్తోంది. రుణాల చెల్లింపులో డిఫాల్ట్ కావడంతో 2024 జూన్ 3న కంపెనీపై దివాలా పరిష్కార ప్రక్రియ కింద జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) విచారణ చేపట్టింది. కంపెనీకి మొత్తం రూ. 57,185 కోట్ల మేర రుణభారం ఉంది.

# ఆఫీస్ స్పేస్‌కి అమెరికన్ సంస్థల దన్ను



దేశీయంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో అమెరికన్ కంపెనీల హవా నడుస్తోంది. 2022%-24 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లో 64.5 మిలియన్ చ.అ. స్పేస్‌ను సదరు సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఈ వ్యవధిలో మొత్తం వర్క్‌స్పేస్ లీజింగ్‌లో ఇది మూడో వంతు కావడం గమనార్హం. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ జేఎల్‌ఎల్ ఇండియా నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2022%-%24 క్యాలెండర్ సంవత్సరాల్లో హైదరాబాద్, ఢిల్లీ%ఎన్‌సీఆర్, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, పుణెలో మొత్తం 190 మిలియన్ చ.అ. ఆఫీస్ స్పేస్‌ను కంపెనీలు లీజుకు తీసుకున్నాయి. ఇందులో చాలా మటుకు అమెరికన్ సంస్థలు ప్రధానంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటు చేశాయి. అమెరికన్ కార్పొరేట్లకు ఐటీ సిటీ బెంగళూరు అత్యంత ప్రాధాన్య లొకేషన్‌గా ఉంటోంది. టెక్నాలజీ, బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా) కంపెనీలు టాప్ నగరాల్లో ఆఫీస్ డిమాండ్‌కి ప్రధాన చోదకాలుగా నిలుస్తున్నాయి. ప్రతిభావంతులైన నిపుణుల లభ్యత, అనుకూల వ్యవస్థ, వ్యయాలు తక్కువగా ఉండటం, వృద్ధికి దోహదపడే విధానాల దన్ను మొదలైన అంశాల వల్ల అమెరికన్ సంస్థలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా మారుతోందని జేఎల్ఎల్ హెడ్ (ఆఫీస్ లీజింగ్, రిటైల్ సర్వీసెస్), సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ (కర్ణాటక, కేరళ) రాహుల్ ఆరోరా చెప్పారు. అమెరికన్ సంస్థలు తీసుకున్న ఆఫీస్ స్పేస్‌లో 70 శాతం భాగాన్ని జీసీసీల కోసం వినియోగించుకోవడమనేది భారత్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడంపైనా, దేశ వృద్ధి అవకాశాలపైనా వాటికి గల నమ్మకానికి నిదర్శనమని ఆయన వివరించారు.

# గ్రీన్‌కోలో వాటా కొనుగోలు చేసిన ఏఎం గ్రీన్




హైదరాబాద్‌కు చెందిన పునరుత్పాదక ఇంధన సంస్థ ఏఎం గ్రీన్ బీవీ (ఏఎంజీ) తన అనుబంధ సంస్థ ఏఎంజీ పవర్ బీవీ ద్వారా ఓరిక్స్ కార్పొరేషన్ నుంచి గ్రీన్‌కో ఎనర్జీ హెూల్డింగ్స్‌లో 17.5 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసింది. 2025 జూలై ముగింపు తరువాత గ్రీన్‌కోలో ఏఎం గ్రీన్ సుమారు 25% వాటా కలిగి ఉంటుంది. 10 గిగావాట్ల కార్యాచరణ ఆస్తులున్న పునరుత్పాదక ఇంధన అగ్రగామి అయిన గ్రీన్‌కో 2030 నాటికి 100 గిగావాట్ల నిల్వ సామర్థ్యాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా, ఎస్ఏఎఫ్, ఇతర సుస్థిర సాంకేతిక పరిజ్ఞానానికి దీర్ఘకాలిక బహిర్గతం కోసం ఏఎంజీ లక్స్ జారీ చేసిన కన్వర్టబుల్ నోట్స్‌లో ఓరిక్స్ కూడా పెట్టుబడులు పెట్టనుంది. కాకినాడలో ఏర్పాటు చేస్తున్న 1 ఎంటీపీఏ గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రం, యూనిపర్, యారా, చెంపోలిస్ టెక్నాలజీ ఆధారిత బయో2ఎక్స్ ప్లాట్‌ఫామ్ వంటి సంస్థలతో భాగస్వామ్యం డీకార్బనైజేషన్, గ్రీన్ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌కు గ్రీన్‌కో కట్టుబడి ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. ఏఎం గ్రీన్, గ్రీన్‌కో కలిసి ప్రపంచంలోని అత్యంత ఇంటిగ్రేటెడ్ పవర్-టు-ఎక్స్ వ్యవస్థలలో ఒకదానికి మార్గదర్శకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇది ప్రపంచ ఇంధన పరివర్తనను వేగవంతం చేస్తుంది.

# డిక్సన్ టెక్నాలజీస్‌లో వాటా విక్రయం



ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్(ఇండియా) ప్రమోటర్ సునీల్ వాచని కంపెనీలో 2.77 శాతం వాటా విక్రయించారు. ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా షేరుకి రూ. 13,301.47 సగటు ధరలో 16.7 లక్షల షేర్లను అమ్మివేశారు. తద్వారా రూ. 2,221 కోట్లకుపైగా అందుకున్నారు. బీఎస్ఈ బల్క్ డీల్ గణాంకాల ప్రకారం కంపెనీ చైర్‌పర్సన్ సునీల్ వాటా దీంతో డిక్సన్‌లో 5.34 శాతం నుంచి 2.57 శాతానికి క్షీణించింది. మొత్తం ప్రమోటర్ల వాటా 32.27 శాతం నుంచి 29.5 శాతానికి దిగివచ్చింది.మోతీలాల్ ఓస్వాల్ ఎంఎఫ్ రెండు దశలలో 2.39 శాతం వాటాకు సమానమైన 14.45 లక్షల డిక్సన్ షేర్లను కొనుగోలు చేసింది. షేరుకి రూ. 13,308 సగటు ధరలో ఇందుకు రూ. 1,924 కోట్లు వెచ్చించింది. ఈ లావాదేవీ తదుపరి డిక్సన్ టెక్నాలజీస్‌లో మోతీలాల్ ఎంఎఫ్ వాటా 2.24 శాతం నుంచి 4.63 శాతానికి ఎగసింది. ఇతర కొనుగోలుదారుల వివరాలు వెల్లడికాలేదు. గతేడాది చివరి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ. 97 కోట్ల నుంచి రూ. 465 కోట్లకు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.

# దేశీయ కళలకు జీవం పోసేలా ఎన్ఎంఏసీసీ భారీ ఈవెంట్



భారతీయ కళలు ఉట్టిపడేలా నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఏసీసీ) ఇండియా వీకెండ్‌ను న్యూయార్క్ నగరంలోని లింకన్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు నీతా అంబానీ తెలిపారు. ఈ వేడుక 2025 సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు జరగనుందని చెప్పారు. ఈమేరకు 'ఎన్ఎంఏసీసీ.ఇండియావికెండ్' ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో వివరాలు వెల్లడించారు. భారతీయ కళల వారసత్వం, సంప్రదాయ నృత్యాలు, సంగీతం, ఫ్యాషన్, వంటకాలు.. వంటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఇందులో ఉండనున్నాయని తెలిపారు

# ప్యారిస్ ఎయిర్‌షోలో రఘు వంశీ టర్బోజెట్ ఇంజిన్




హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్యారిస్‌లో జరుగుతున్న 55వ అంతర్జాతీయ ఎయిర్‌షోలో హైదరాబాద్ సంస్థ రఘు వంశీ ఏరోస్పేస్ గ్రూప్ తమ 40 కేజీఎఫ్ మైక్రో టర్బోజెట్ ఇంజిన్‌ను ఆవిష్కరించింది. దీన్ని పూర్తిగా దేశీయంగా రూపొందించినట్లు సంస్థ ఎండీ వంశీ వికాస్ తెలిపారు. అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ (యూఏవీ), క్రూయిజ్ మిసైల్స్ కోసం తయారు చేసిన ఈ ఇంజిన్‌ను డీఆర్‌డీవో అధికారుల సమక్షంలో విజయవంతంగా పరీక్షించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హార్డ్‌వేర్ పార్క్‌లో ఏర్పాటు చేస్తున్న 2,50,000 చ.అ. తయారీ ప్లాంటు 2026 ప్రారంభం నాటికి అందుబాటులోకి రావచ్చన్నారు.



# విడాకుల వార్తలపై స్పందించిన నయనతార.. ఒక్క ఫొటోతో రూమర్స్‌కి చెక్

'లేడీ సూపర్ స్టార్' నయనతార తన భర్త విఘ్నేశ్ శివన్‌తో విడాకులు తీసుకోబోతుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ తన భర్తతో అన్యోన్యంగా ఉన్న ఫొటోను షేర్ చేసింది. నయనతార ఇటీవల తన సోషల్ మీడియా స్టోరీస్‌లో ఒక పోస్ట్ షేర్ చేసింది. అందులో.. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా మీవల్ల ఫేస్ చేశా అంటూ రాసుకొచ్చింది. అయితే ఈ పోస్టును నయన్ కొద్దిసేపటికే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే స్క్రీన్‌షాట్‌ల రూపంలో వైరల్ అయి, నయనతార-విఘ్నేష్ శివన్ మధ్య విభేదాలు తలెత్తాయని, విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారానికి దారితీసింది. ఈ వార్తలు వైరలయ్యిన వెంటనే, నయనతార తన భర్త విఘ్నేష్ శివన్, పిల్లలతో కలిసి పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆలయంలో దంపతులిద్దరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాష్టాంగ నమస్కారాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, వారి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, విడాకుల వార్తలు అవాస్తవమని స్పష్టమైంది. అయితే తాజాగా తన విడాకుల వార్తలపై మరోసారి స్పందించింది నయనతార.. తాజాగా నయన్ తన సోషల్ మీడియాలో విఘ్నేష్ శివన్ నేలపై పడుకుని ఉండగా, ఆయనపై ఎక్కి కూర్చున్న ఒక ఫోటోను షేర్ చేస్తూ, "మా గురించి కొన్ని పనికిమాలిన వార్తలు చూస్తున్నప్పుడు మా రియాక్షన్ ఇలాగే ఉంటుంది" అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# ఐరెన్ లెగ్ అన్నారు.. రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారు.. ఇప్పుడు ఇలా..

సాధారణంగా సినీరంగంలో నటీనటులుగా రాణించడం అంత సులభం కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ అనేక అవమానాలు, సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హోదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తమదైన ముద్రవేసినవారే. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా టాప్ హీరోయిన్?గా రాణిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ విద్యాబాలన్. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. "కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది.. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు. ఆ ఒక్క సినిమా ఆగిపోయిందని తెలిసి రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావం చూపించింది" అంటూ చెప్పుకొచ్చింది.






## ఓటీటీలో 'మోతేవరి లవ్‌స్టోరీ'.. టైటిల్ కొత్తగా ఉందన్న ఆనంద్ దేవరకొండ

అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన తాజా వెబ్ సిరీస్ 'మోతేవరి లవ్‌స్టోరీ'. ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా తెరకెక్కిన ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ ఆగస్ట్ 8 నుంచి ప్రముఖ ఓటీటీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్శి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం.. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. 'నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. 'మోతెవరి లవ్ స్టోరీ' అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి' అని అన్నారు. అనిల్ జీలా మాట్లాడుతూ ..'మా 'మై విలేజ్ షో' టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.




# 'కేడీ ది డెవిల్' భారీ యాక్షన్ సినిమా (టీజర్)

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి మరో పాన్ ఇండియా చిత్రం 'కేడీ ది డెవిల్' రాబోతుంది. తాజాగా టీజర్ విడుదల చేశారు. ఒకప్పుడు కర్ణాటక రాష్ట్రానికే పరిమితం అయిన కన్నడ త్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో దుమ్మురేపుతోంది. కేజీఎఫ్, కేజీఎఫ్%-%2, విక్రాంత్ రోణా, చార్లీ 777, కాంతార తదితర చిత్రాలు ఇతర పరిశ్రమలను కన్నడం వైపు తిరిగి చూసేలా చేశాయి. ధృవ సర్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్ర పోషించారు. ఆపై శిల్పాశెట్టితోపాటు రవిచంద్రన్ నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం తమిళనాడు విడుదల హక్కులను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ మూవీస్ సంస్థ భారీ ధరకు కొనుగోలు చేసింది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. %ఖఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కోనంకి, నిషా వెంకట్ కోనంకి నిర్మించారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332